# పిల్లల కొరకు బైబిలు

బహుమతులు



# దానియేలు మరియు సింహముల గుహ

వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Jonathan Hay

దత్తత చేసుకున్న వారు: Mary-Anne S.

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2017 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

రాజైన దర్యావేషు తన రాజ్యమంతటిపైన అధిపతులుగా ఉండుటకై నూట ఇరువదిమంది ...



... అధిపతులను నియమించి వారిపైన ముగ్గురిని ప్రధానులుగా నియమించాడు. వారిలో దానియేలు ముఖ్యుడు.



రాజగు దర్యావేషు తన రాజ్యమంతటిపైన దానియేలును ముఖ్య అధిపతిగా నియమించుటకు ఉద్దేశించాడు.



మిగతా అధిపతులు దానియేలుపై అసూయను
పెంచుకొని అతనిపై ఏదైన నేరము మోపుటకు
ప్రయత్నించారు కాని దానియేలులో
వారు ఏ లోపమును
కనుగొనలేకపోయారు.



వారు ఎంత తీవ్రముగా ప్రయత్నించినను దానియేలులో వారు ఏ లోపమును కనుగొనలేకపోయారు. దానియేలు నమ్మకస్థుడై ఏ నేరమైనను తప్పయినను చేయక తన పనిని శక్తిలోపము లేకుండా సమర్థముగా చేయుచువచ్చాడు.



వారు దానియేలులో ఏ లోపమును కనుగొనలేమని
తెలిసికొని, దానియేలును ఇబ్బంది పెట్టుటకు
దానియేలు అనుదినము
తన దేవునికి
చేయుచున్న
ప్రార్థనను తమకు
అవకాశంగా
మలుచుకొనుటకు
ఆలోచించారు.



కుయుక్తితో దానియేలు శత్రువులు రాజు చేత ఒక శాసనమును పుట్టించి రాజునకు తెలియకుండానే దానిపై రాజుచేత సంతకమునుకూడా చేయించారు.




ఆ శాసనమేమనగా ప్రజలందరూ రాజునకు మాత్రమే ప్రార్ధన చేయాలి లేనిచో రాజాజ్ఞను ధిక్కరించి వారందరూ సింహముల గుహలో పడద్రోయబడుతారు.

రాజైన దర్యావేషు నూతన శాసనమును చేయుట.



ఈ సంగతి తనకు
తెలిసినప్పటికీ, దానియేలు
యధాప్రకారముగా తన
యింటికి వెళ్ళి గది కిటికీలు
తెరచి దేవునికి ప్రార్థించాడు.







అప్పుడు ఆ మనుష్యులందరూ
గుంపుగా వచ్చి
దానియేలుపై
రాజుకు ఫిర్యాదు
చేశారు. రాజు
దానియేలును
రక్షించుటకు
ప్రయత్నించినను
కాపాడలేకపోయాడు.



శాసనము
ప్రకారం
దానియేలును
సింహాపుగుహలో
పడద్రోయుటకు
రాజు
ఆజ్ఞాపించాడు.

బంట్రౌతులు దానియేలును పట్టుకొనిపోయి సింహముల గుహలో పడద్రోశారు. అప్పుడు రాజు దానియేలుతో "నీవు అనుదినము తప్పక సేవించుచున్న నీ దేవుడే నిన్ను రక్షించును" అని అన్నాడు.



ఆ రాత్రియంతయు రాజుకు నిద్ర పట్టలేదు. మరుసటి ఉదయమునే రాజు సింహపుగుహ యొద్దకు వెళ్ళాడు.



గుహ దగ్గరకు రాగానే రాజు దుఃఖస్వరముతో దానియేలును పిలిచి "నిత్యము నీవు సేవించుచున్న నీ దేవుడు నిన్ను రక్షింపగలిగెనా?" అని అతనిని అడిగాడు. ఇప్పుడు దానియేలు ఇవ్వబోయే ప్రత్యుత్తరమును బహుశా రాజు ఊహించిఉండడు.





దానియేలు
రాజుతో "రాజా,
నేను నా దేవుని దృష్టికి
నిర్దోషినిగా కనబడితిని గనుక ఆయన
తన దూతను పంపి సింహములు
నాకు ఏ హానియు
చేయకుండ
వాటి నోళ్ళు
మూయించాడు.

నేను నీ
దృష్టికి నేరము
చేసినవాడను
కాదుగదా!" అని
అన్నాడు.



రాజైన దర్యావేషు మహా సంతోషముతో దానియేలును సింహాపుగుహనుండి బయటకు తీయమని ఆజ్ఞాపించాడు.



దానియేలును దేవుడే
రక్షించాడని రాజైన దర్యావేషు
తెలిసికొని దానియేలుపై నిందను
మోపినవారిని సింహపుగుహలో
పడద్రోయించాడు.
సింహములు
వారిని చంపి
తినివేశాయి.



రాజైన దర్యావేషు దానియేలును పరలోకమందున్న దేవుడు రక్షించిన సంగతిని లోకమంతయు తెలిసికొనులాగున తన రాజ్యములో ఉన్న ప్రజలందరూ దానియేలు దేవునికి భయపడవలెనని వ్రాయించాడు.

దర్యావేషు దానియేలును గొప్పగా హెచ్చించి ఘనపరచాడు.



దానియేలు మరియు సింహముల గుహ

ఈ కథను మనము బైబిలులో

దానియేలు 6వ అధ్యాయము

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే
వెలుగుకలుగును” కీర్తనలు 119:130

ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైె దేవుని గూర్చి తెలియచేస్తుంది మరియు ఆయన ఎవరో నువ్వు తెలుసుకోవాలని కోరుకుంటున్నాడు. దేవునిక తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు, పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసును సిలువపై నీ శిక్షను భరించుటకును మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై పరలో కమను, గృ్హహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించుమని అడిగిన యెడల ఆయ నివసించును. న నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో మరియు నీవు యుగ్నయుగ్నముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగ్లు చెప్పుము:
ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు
నా పాపముల కొరకు నీవు మనిషిగా పుట్టి మరణించి మరియు
మరలా సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నా
పాపములను క్షమించుము, ఆ విదముగా నేను కొత్త జీవితమును పొదె
దను, ఒక రోజున నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును. నేను నీ
బిడ్డగా జీవించుటకును మరియు నీకు లోబడుటకును నాకు సహాయ
ము చేయుము.ాల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకున
ు మరియు నీకు లోబడుటకును నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితొ మాట్లాడుము!

యెహాను 3:16